# విశాల భారతి
తెలుగు దిన పత్రిక
epaper:vishalabharati.com
సోమవారం, హైదరాబాద్ 07.07.2025 | 24 క్యారెట్లు 9,833.00 | కిలో వెండి 1,10,000 | 28 °C | సంపుటి:3 | సంచిక:189
www.vishalabharati.com


ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ తెలంగాణ:

# డిప్యూటీ సీఎం



- ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం మల్లు అన్నారు
- ఖమ్మం జిల్లాలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు
- రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తున్నాము
- రూ.17, 500 కోట్లు వ్యవసాయ వినియోగం
- మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత అని స్పష్టం చేశారు

3లో





## మోదీ ప్రభుత్వం విద్వేషాలని
# రెచ్చగొడుతోంది

- బీజేపీ దేశ ప్రజలకు చేసిందేమి లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు
- బీజేపీదేశ ప్రజలను అడుగడుగునా మోసం చేసింది
- మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ
- మోదీ ఫెయిల్యూర్స్ సంగతేందని రామచందర్‌రావుని ప్రశ్నించారు
- 11 ఏళ్ల మోదీ పాలనలో బీసీలకు ఏం చేశారని మాజీ ఎంపీ వీ.హనుమంత్ రావు ప్రశ్నించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్‌రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను మంత్రి పొన్నం ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తేలేని బీజేపీ నేతలు తమకు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మోదీ సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేందని రామచందర్‌రావుని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని ఆరోపించారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం విద్వేషాన్ని రెచ్చగొట్టడం అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మోదీ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. అలాంటి మీరు మా సీఎంకి లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గురువింద సామేతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ సెటైర్లు గుప్పించారు.

11 ఏళ్ల మోదీ పాలనలో బీసీలకు ఏం చేశారని మాజీ ఎంపీ వీ.హనుమంత్ రావు ప్రశ్నించారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో హనుమంత్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు తొలి ఏకాదశి, పీర్ల పండగ శుభాకాంక్షలు తెలిపారు. మూడుసార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీనీ కలసి.. బీసీలకు వేర్వేరుగా మినిస్ట్రీ ఏర్పాటు చేయాలని కోరామని గుర్తుచేశారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో ఓబీసీలను పైకి తీసుకురావడానికి కర్ణాటకలో ఈ నెల(జులై) 15వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కర్ణాటక

మిగతా 2 లో



అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయాలు నువ్వా నేనా అన్నట్లు సాగుతున్నాయి కల్వకుంట్ల కుటుంబంలో అంతర్గత కలహాలు, పోరాటాలు

## రేవంత్ రెడ్డి వంద సీట్ల
# నమ్మకం 100
# ఎలా..?

- సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి డబ్బు సంచులు మోస్తున్నాడని కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రేవంత్ రెడ్డి స్పందించక పోవడం కేటీఆర్ ఆరోపణలకు బలంగా మారుతుంది
- కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ చెబుతున్నారు

2లో




## అంగన్వాడీల్లో
# కొలువుల జాతర!

- అంగన్వాడీ కేంద్రాల్లో 20 శాతం పోస్టులు ఖాళీ
- టీచర్లు, హెల్పర్లు లేకపోవడంతో కష్టంగా నిర్వహణ
- 65 ఏళ్లు నిండిన వారు ఉద్యోగ విరమణ
- ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయం
- 14,236 పోస్టులకు శిశు సంక్షేమ శాఖ ఆమోదం
- ఖాళీల్లో 6,399 టీచర్, 7,837 హెల్పర్ పోస్టులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు 20 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టీచర్లు, హెల్పర్లు లేకపోవడంతో కొన్నిచోట్ల రోజువారీ నిర్వహణ, పూర్వ ప్రాథమిక విద్యా బోధన, పోషకాహారం అందించడం కష్టంగా మారుతోంది. పక్కా భవనాలు, సిబ్బంది లేకపోవడంతో ఏజెన్సీలు, ఇతర ప్రాంతాల్లో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణ కష్టతరంగా మారుతోంది. 65 ఏళ్లు నిండిన వారిని ఉద్యోగ విరమణ చేయిస్తున్న ప్రభుత్వం, వాటిని భర్తీ చేయకపోవడంతో ఖాళీల సంఖ్య పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం ఈ పరిస్థితిని అధిగమించేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీలను భర్తీ చేయాలని

మిగతా 2 లో

## తెలంగాణ మహిళలకు
# 1.30 కోట్ల చీరలు

- స్వయం సహాయక సంఘాల సభ్యులకు తీపి కబురు
- సభ్యురాలికి రెండు చొప్పున చీరలు
- మొత్తం 1.30 కోట్ల చీరలను పంపిణీ
- సుమారు 4 కోట్ల మీటర్ల చీరలు అవసరమని అంచనా
- చీరల తయారీ ప్రస్తుతం సిరిసిల్లలో జరుగుతుంది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రంలోని 65 లక్షల మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది.హో ప్రతి సభ్యురాలికి రెండు చొప్పునహో మొత్తం 1.30 కోట్ల చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భారీ కార్యక్రమం కోసం సుమారు 4 కోట్ల మీటర్ల చీరలు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ చీరల తయారీ ప్రస్తుతం సిరిసిల్లలోని పవర్‌లూమ్ లపై ముమ్మరంగా సాగుతోంది. ఇప్పటికే కోటి మీటర్ల చీరలు తయారై ప్రాసెసింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన వాటి ఉత్పత్తి కూడా వేగంగా కొనసాగుతోందని సమాచారం. సిరిసిల్లలో రోజుకు సుమారు 5 వేల మంది పవర్‌లూమ్ కార్మికులు ఈ పనిలో నిమగ్నమై ఉన్నారు.

ప్రభుత్వం ఈ చీరల తయారీని సెప్టెంబర్ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కోసం బీసీ సంక్షేమ శాఖ ఇప్పటికే రూ. 318 కోట్లను విడుదల చేసింది. చీరల డిజైన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఖరారు చేశారు. ఈసారి దసరాకు లేదా ప్రభుత్వం నిర్ణయించే మరో తేదీలో ఈ చీరలను పంపిణీ చేయనున్నారు.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సిరిసిల్ల జిల్లాలో సాంచాల సవ్వడి మొదలైంది. గత నెల

## ఇది నో స్టాక్ సర్కార్:
# ఎమ్మెల్సీ కవిత

- తెలంగాణలో ఎరువుల కొరతపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం
- కేసీఆర్ పాలనలో రాజులుగా అన్నదాతలు
- ఇది నో స్టాక్ సర్కారు అంటూ ఎద్దేవా చేశారు
- డీఏపీ, పొటాష్ కోసం భారీ క్యూ లైన్లు
- పోలీస్ స్టేషన్లలో ఎరువులు అమ్మే పరిస్థితి

4లో



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
07.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## మోదీ ప్రభుత్వం విద్వేషాలని రెచ్చగొడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

సీఎం సిద్ధరామయ్య తనకు ఆహ్వానం పంపారని గుర్తుచేశారు హనుమంత్ రావు.
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎందుకు రైల్‌రోకో చేస్తుందో అర్థం కావడం లేదని హనుమంత్ రావు విమర్శించారు. తాము 42శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే కవిత అప్పుడు రైల్ రోకో చేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభ విజయవంతం అయిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారని అన్నారు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ కోసం కష్టపడిన వాళ్లకు పదవి ఇవ్వాలని పీఏసీ సమావేశంలో చెప్పారని హనుమంత్ రావు పేర్కొన్నారు.



## కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలంలోని మల్కాపురం గ్రామ శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి దేవస్థానం ఈనెల 12 శనివారం నుండి 14 సోమవారం వరకు జరుగు 20వ బోనాలు ఉత్సవ సందర్భంగా కరపత్రం,వాల్ పోస్టర్లు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సల్వాది మోహన్ బాబు కార్యనిర్వహణాధికారి,మరియు చైర్మన్ చిలుకూరు మల్లారెడ్డి, ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి,చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి,ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్,ఎల్లంకి రమేష్ చారి,సంగం యాదమ్మ మల్లేష్,ఫకీరు గణేష్ రెడ్డి,చేపూరి మహేష్,ఈడుదుల లింగస్వామి, పబ్బు కిరణ్ గౌడ్,శివప్రసాద్ శర్మ అర్చకులు మరియు సిబ్బంది ఏ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వంద సీట్ల నమ్మకం ఎలా..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఏపీలో పరామర్శ రాజకీయాలు సాగుతుంటే, తెలంగాణలో నీళ్ళ రాజకీయాలు సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయాలు నువ్వా నేనా అన్నట్లు సాగుతున్నాయి. కల్వకుంట్ల కుటుంబంలో అంతర్గత కలహాలు, పోరాటాల కారణంగా బిఆర్ఎస్ పార్టీలో అయోమయ స్థితిలో ఉన్నప్పటికీ, కేటీఆర్, హరీష్ రావు ఇద్దరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగానే ఎదుర్కొంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి డబ్బు సంచులు మోస్తున్నాడని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేస్తున్నా రేవంత్ రెడ్డి స్పందించక పోవడం కేటీఆర్ ఆరోపణలకు బలం చేకూర్చుతున్నట్లవుతోంది.

ఇదే సమయంలో ఆర్థిక సమస్యలు, కాంగ్రెస్ అధిష్టానం, కేంద్ర ప్రభుత్వం ఒత్తిళ్ళ కారణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాళ్ళు చేతులు కట్టేసినట్లున్నా, బిఆర్ఎస్ పార్టీని గట్టిగానే ఎదుర్కొంటున్నారు.

కేసీఆర్‌కి దమ్ముంటే శాసనసభకు రావాలని సవాళ్ళు విసురుతున్నారు. బనకచర్ల, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఎఫ్–1 రేసింగ్ కేసులపై శాసనసభలోనే చర్చిద్దామని సిఎం రేవంత్ రెడ్డి సవాలు విసురుతున్నారు. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురూ ఆ సవాలు వినపడనట్లు రాజకీయాలు చేస్తున్నారు.

వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని, కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ చెప్పుకొంటున్నారు. కానీ శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మా ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుందని లేకుంటే కూల్చేస్తామని కేటీఆర్ బెదిరించేవారు. కానీ మా ప్రభుత్వం 18 నెలలు పూర్తిచేసుకొని దూసుకుపోతోంది.

కాంగ్రెస్ పార్టీ 100 ఎమ్మెల్యే, 15 ఎంపీ సీట్లు తప్పకుండా గెలుచుకుంటుంది. ఒక్క సీటు తగ్గినా దానిని నేనే బాధ్యత వహిస్తాను," అంటూ సిఎం రేవంత్ రెడ్డి శపథం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి తొలిసారిగా ఇంత నమ్మకంగా 100 సీట్లు గెలుచుకొని రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వస్తామని ప్రకటించడం ఏదో ఊక దంపుడు ఉపన్యాసంగా కొట్టి పడేయలేము. ఏడాదిన్నార పాలనపై నిఘా వర్గాల ద్వారా ఫీడ్ బ్యాక్ తెప్పించుకునే ఆ మాట అని ఉండవచ్చు. రాష్ట్రంలో బీజేపి, బిఆర్ఎస్ పార్టీల పరిస్థితిని, వాటి అంతర్గత సమస్యలని అన్నిటినీ పరిగణనలోకి తీసుకునే వచ్చే ఎన్నికలలో గెలుస్తామని చెప్పి ఉండవచ్చు.



100 కి ఒక్క సీటు తగ్గినా నాదే బాధ్యత అని సిఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆయనలో పెరిగిన ఆత్మవిశ్వాసానికి నిదర్శనంగా భావించవచ్చు. ఈదీగాక 2023 ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తానని రేవంత్ రెడ్డి ముందే శపథం చేసి నెగ్గించుకున్నారు. కేసీఆర్‌ని జైలుకి పంపించి చిప్ప కూడు తినిపిస్తానని మరో శపథం చేశారు. దానిని నెరవేర్చుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణని వేగవంతం చేశారు. కనుక ఏదో ఆ కేసులో కేసీఆర్‌తో సహా బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలను జైలుకి పంపించే అవకాశం కనిపిస్తోంది. అందువల్లే 2028 ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోగలనని సిఎం రేవంత్ రెడ్డి చాలా నమ్మకంతో ఉన్నట్లు భావించవచ్చు.



## మణుగూరు ఐటిఐ నుంచి ఎక్సెలెంట్ అవార్డు అందుకున్న విద్యార్థులు

**మణుగూరు, విశాలభారతి:**
ప్రభుత్వ ఐటిఐ లో చదువుకొని సింగరేణిలో ఉద్యోగాలు చేస్తున్న ఇద్దరు విద్యార్థులు తెలంగాణ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ వారు అంద చేసిన ఎక్సెలెంట్ అవార్డులను శనివారం హైదరాబాద్ లో అందుకున్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ప్రభుత్వ ఐటిఐ ల్లో చదువుకుని ఉన్నత ప్రభుత్వ రంగా సంస్థ ల్లో ఉద్యోగం పొందిన విద్యార్థులను కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానం చేసారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండడం అభినందనీయమని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ నుంచి అవార్డులు పొందిన ఎలక్ట్రిషన్ విద్యార్థి ఎస్ డి సమీర్, జె. ద్వారకామై లను ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి రవి లు అభినందించారు.

## నిరుపేదలకు 120 చదరపు గజాల స్థలాన్ని కేటాయించాలి



ఇండ్లు లేని నిరుపేదలందరికీ ప్రభుత్వం120 చదరపు గజాల స్థలాన్ని కేటాయించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా గ్యార నర్సింహ్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం గౌరెల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 238 ప్రభుత్వ భూమి సుమారు 84 ఎకరాలపై చిలుకు ఉన్నది అని ఇందులో వ్యవసాయం కొరకు రైతులకు ఇవ్వంగా మిగులు భూమి సుమారు 50 ఎకరాల భూమి నిరుపేదలైన ప్రజలకు కేటాయించాలని, సమాచార హక్కు చట్ట ప్రకారం పహానిలు తాసిల్దారు ఇవ్వడం జరిగింది. దానిలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ప్రభుత్వం 120 చదరపు గజాల స్థలాన్ని పేదలకు ఇవ్వాలని గత 29 సంవత్సరాలుగా అధికారులను కోరడం జరుగుతున్నది,వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలు గుడిసెలు 29 సంవత్సరాల క్రితం అక్కడనుండి ప్రభుత్వ అధికారులు క్రషర్ మీషన్ యాజమాన్యంతో కుమ్ముక్కై తొలగించడం జరిగింది, నాటి నుండి నేటి వరకు పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని పోరాటం జరుగుతుంది, అలాగే ఇల్లు ఒకటే ఉండి నలుగురు అన్నదమ్ములు ఉంటూ ఒక ఇంటిలో ఉండలేక కిరాయి ఇళ్లకు కిరాయిలు చెల్లించలేక పిల్లల స్కూలు కాలేజీ ఫీజులు చెల్లించలేక అతి కష్టం మీద బతికేడుస్తున్నారు, ఇలాంటి పేదవారికి ఇంటి స్థలం కేటాయించాలని , అధికారులు రాజకీయ నాయకులు పేదల పక్షాన నిలబడి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.

– పెద్ద అంబర్ పేట్, విశాలభారతి

# అంగన్వాడీల్లో కొలువుల జాతర!

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయిచింది. మొత్తం 14,236 పోస్టులకు శిశు సంక్షేమ శాఖ ఆమోదం తెలిపింది. కానీ నోటిఫికేషన్ల జారీకి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. రెండు రోజుల క్రితం దీనిపై సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. త్వరగా పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొత్తం ఖాళీల్లో 6,399 టీచర్, 7,837 హెల్పర్ పోస్టులు ఉన్నాయి.

తెలంగాణలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో కేంద్రంలో టీచర్‌తో పాటు హెల్పర్ తప్పనిసరిగా ఉండాలి. గతంలో ఈ పోస్టులకు ఎంపికైన వారిలో పలువురు రిజైన్ చేయడం, ఇప్పటికే పని చేస్తున్న వారికి సూపర్‌వైజర్లుగా పదోన్నతులు రావడంతో సిబ్బంది కొరత ఏర్పడింది. 65 ఏళ్లు నిండిన టీచర్లు, సహాయకులు ఉద్యోగ విరమణ చేశారు. వారి సంఖ్య దాదాపు 7 వేలుగా ఉంది. ఖాళీలు ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయి. అక్కడి కేంద్రాల్లో స్థానిక ఆదివాసీలు, గిరిజనుల్ని నియమించి, వారితోనే పూర్వ ప్రాథమిక విద్యను మాతృభాషలో అందించాలని సర్కార్ భావిస్తోంది. ఈ మేరకు నియామకాలు చేపట్టేందుకు సాంకేతిక అడ్డంకులు ఎదురవుతున్నాయి.



గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాల్లో స్థానిక ఆదివాసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉండేవి. ఈ రిజర్వేషన్ల జీవోను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఎలా ముందుకు వెళ్లాలని సంబంధిత శాఖ సమాలోచనలు చేస్తోంది. సాధారణ ఉద్యోగ ప్రకటన కింద నోటిఫికేషన్ ఇస్తే మాతృభాషలో విద్యాబోధన కష్టమవుతుందని అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో నోటిఫికేష న్లో సంబంధిత భాషలు తెలిసి ఉండాలన్న నిబంధన చేర్చితే ఎలా ఉంటుంది అన్న విషయాన్ని పరిశీలిస్తోంది. ఇతర రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో నియామకాలు ఏవిధంగా చేపడుతున్నారో అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని శిశు సంక్షేమశాఖ అధికారులను ఆ శాఖ మంత్రి ఆదేశించారు. అధ్యయన నివేదిక అనంతరం ఉద్యోగ ప్రకటనలపై ముందుకు వెళ్లనుంది.



## శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్ర నగర్, విశాలభారతి:**
మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో దేశ జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహా నేత, విద్య వేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర నగర్ బీజేపీ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం శ్యాంప్రసాద్ ముఖర్జీ ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకులు జోగి రవి, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, బుచ్చి రెడ్డి, నరసింహ, జగన్, వెంకట్ రమణ గుప్తా, బబ్లూ, ఎల్ వి రెడ్డి, గోపాల్ నాయక్, రవి పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో తొలి ఏకాదశి వేడుకలు

రాజేంద్రనగర్, విశాలభారతి: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ బీరప్ప మల్లన్న స్వామి ఆలయ ప్రాంగణంలో తొలి ఏకాదశి సందర్భంగా ఎల్లమ్మ అమ్మవారికి శాఖాంబరి పూజా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు బీరప్ప , ప్రధాన కార్యదర్శి ఈ. వెంకటేశ్వరరావు, కోశాధికారి గణేష్, కమిటీ సభ్యులు యాదయ్య, శ్రీరాములు, బాబు తదితరులు పాల్గొన్నారు.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
07.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# కార్పొరేటర్ ని ఘనంగా సన్మానించిన మహేశ్వరి కాలనీవాసులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని మహేశ్వరి కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా కాలనీవాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ గత నాలుగున్నర సంవత్సరాలుగా హయత్ నగర్ లో ఉన్నటువంటి అన్ని కాలనీలో భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్ నిర్మాణం,మంచి నీటి పైప్ లైన్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, మహేశ్వరి కాలనీలో కూడా దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేయడం జరిగిందని, వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజ్ మరియు మంచినీటి పైప్ లైన్ నిర్మాణం పూర్తయిన చోట్ల పటిష్టమైన ప్రణాళికతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని మహేశ్వరి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరి కాలనీ అధ్యక్షులు పాండవ్ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శంకర్ గౌడ్ , చంద్రబాబు, శ్రీధర్ రెడ్డి , నర్సింహులు, మల్లారెడ్డి , రామచంద్ర రెడ్డి , నరేందర్ రెడ్డి తోపాటు కాలనీవాసులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కీసరలో పెద్ద ఎత్తున మొహరం వేడుకలు

**కీసర,విశాలభారతి:**
ఆదివారం కీసరలో మొహర్రంను పురస్కరించుకొని షియా ముస్లింలు ఇమామ్ హుస్సేన్ సంతాపంగా మాతం నిర్వహించారు. కర్బలో ఇమాం హుస్సేన్ ఆయన కుటుంబం చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకోవడానికే ఈ మొహరం కార్యక్రమం అని ముస్లింలు పెద్దలు అంటున్నారు. ప్రజలు పిర్లకు ధట్టీలు కట్టి మొక్కలు తీర్చుకున్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో జరిగే విధంగా కీసరలో పెద్ద ఎత్తున ఈ మొహరం వేడుకలు జరుగుతాయి. బ్లేడ్లతో ఛాతీపై గుద్దుకుంటు యా హుస్సేన్ అంటూ బాధను వ్యక్తం చేస్తూ సయ్యద్ లు మొహమదియుల పీర్ల కొట్టం వరకు ఇలానే వెళ్తారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి కీసర చుట్టుపక్కల నుండి అలాగే నగరం నుండి కూడా బాగా ప్రజలు తరలివస్తారు.



# దరువు అంజన్నకు శుభాకాంక్షలు

## బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ, సీనియర్ జర్నలిస్టు దాసరి రాహుల్ ప్రదీప్

**కూకట్ పల్లి, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ సభ్యులుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు,ఓయూ జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దరువు అంజన్నను నియమించిన సందర్భంగా వారిని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని మీడియా కార్యాలయంలో ఆయనకు శాలువా పూల మొక్కను అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులను అవరోధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, భాస్కరా చారి, ఇప్ప రాకేష్, కొత్తూరు మహేష్, మారుతి సాగర్, అనిల్ యాదవ్, శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ వర్ధంతి

**సికింద్రాబాద్, విశాలభారతి:**
బాబు జగ్జీవన్ రావు రామ్ వర్ధంతి ని సికింద్రాబాద్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీతా ఫల్ మం డి చౌరస్తాలోని హా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక ఎస్ సి, ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో నాయకులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణ, వల్లారపు శ్రీనివాస్, గరిగే ప్రవీణ్, వెంకట స్వామి, నాయుడు, చంద్రమోహన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ తెలంగాణ: డిప్యూటీ సీఎం

## ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం మల్లు అన్నారు

- ఖమ్మం జిల్లాలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు
- రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తున్నాము
- రూ.17, 500 కోట్లు వ్యవసాయ వినియోగం
- మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత అని స్పష్టం చేశారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా.. వారికి జవాబుదారీగా తమ ప్రభుత్వం ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు రాదని వివిధ పార్టీల నేతలు గతంలో అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవన్నారు. రూ.17, 500 కోట్లు వ్యవసాయ వినియోగం కోసం విద్యుత్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మీకు మిగిలే నగదుతో మీ పిల్లలను చదివించు కోవచ్చని మహిళలకు ఆయన తెలిపారు. ఆ నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని వివరించారు. మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత అని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని.. అవి వచ్చే ఏడాదికి పూర్తవుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళ పాలనలో ఇళ్లు ఇవ్వలేక పోయిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇళ్ళు ఇస్తామని ఆ నాడు చట్ట సభలో ప్రకటించామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అధికారులు సమన్వయంతో ఇళ్లు నిర్మించాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళ్ళు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేల ఇళ్లు ఇస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదని విమర్శించారు. నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే తమ లక్ష్యమన్నారు. ఏకాదశి రోజున పేద వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మీ ఓటు వృధా కానివ్వనని గతంలో తాను మాటిచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా ఉండి.. ప్రతి రూపాయి పోగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే.. రేషన్ కార్డులున్న 95 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. రూ.13,500 కోట్లు సన్న బియ్యం కోసం కేటాయించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు.

రూ. 21,500 కోట్ల నగదును మహిళలకు వడ్డీ లేని రుణాలుగా ఇచ్చామని వివరించారు. గత ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు సైతం ఇవ్వలేదని మండిపడ్డారు. రూ. 6 వేల కోట్ల నగదును మహిళల ఉచిత బస్సు ప్రయాణం కింద ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రూ. 21 వేల కోట్ల మేర నగదును మూడు నెలల్లోనే రుణ మాఫీ చేసిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని.. ఇంకా 30 వేల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంలో ఇప్పుడు తాము అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయ లేదని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు.

# టీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడిగా రాజేష్ ఎన్నిక



- ఏకగ్రీవంగా ఎన్నికైన టిపిఎస్ఏ రంగారెడ్డి జిల్లా కమిటీ
- పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారం కోసం ముందుంటానని రాజేష్ హామీ
- జిల్లా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కమిటీ

తెలంగాణ పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ కమిటీని రాష్ట్ర కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. టీపీఎస్ఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా జి. రాజేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి మున్నూరి శ్రీకాంత్ , ఉపాధ్యక్షులు పి. దేవేందర్ గౌడ్, రాజ్ కుమార్, రహీమ్ పాషా, దీపికా. వర్కింగ్ ప్రెసిడెంట్ గా నవీన్ కుమార్ లతో కూడిన పూర్తిస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ .. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు సమస్యల ను పరిష్కరించడంలో ముందుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర ప్రతినిధులు పండరీనాథ్, శ్రీమతి వాణీ, సురేందర్, సురేష్ , ప్రవీణ్ మరియు లక్ష్మీ నారాయణ లు పాల్గొన్నారు.

– ఇబ్రహీంపట్నం, విశాలభారతి

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం ఇనాంగూడ గ్రామం, యశోద నగర్ కు చెందిన కుంచపు శ్రీనివాస్ (48) తండ్రి రామయ్య వృత్తిరీత్యా కూలి పని చేసుకునేవాడని, అతని భార్య కుంచపు లక్ష్మి (39) వీరికి ఇద్దరు సంతానం కుంచపు రాజేశ్వరి(19) కుంచపు రాంబాబు(17) లు తమ బంధువులతో కలిసి కీసరకు వెళ్లి తిరిగి అబ్దుల్లాపూర్మెట్ ఇనాం గూడా గ్రామంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద దిగినట్లు సమయం 7:30 లకు ఎన్ హెచ్ 65 రోడ్డు దాటుతుండగా ఒక గుర్తు తెలియని లారీ కంటైనర్ వారిని ఢీ కొట్టి పారిపోవడం జరిగిందని అన్నారు, కుంచపు శ్రీనివాస్ కు తీవ్ర గాయాలు కావడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు, మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కి తరలించడం జరిగిందన్నారు , కుంచపు శ్రీనివాస్ భార్య కుంచపు లక్ష్మి కి తీవ్ర గాయాలు అవడంతో వారిని చికిత్స నిమిత్తం మనోజ్ఞ ఆస్పత్రికి తరలించారు, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. **- పెద్ద అంబర్ పేట్, విశాలభారతి**

# ఇది నో స్టాక్ సర్కార్: ఎమ్మెల్సీ కవిత



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో ఎరువుల కొరతపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. కేసీఆర్ పాలనలో రాజులుగా బతికిన అన్నదాతలు ఇప్పుడు రోడ్డున పడ్డారన్నారు. ఇది నో స్టాక్ సర్కారు అంటూ ఎద్దేవా చేశారు. డీఏపీ, పొటాష్ కోసం రైతులు భారీ క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని, గతంలోలాగే పోలీస్ స్టేషన్లలో ఎరువులు అమ్మే పరిస్థితి తెచ్చారని దుయ్యబట్టారు.

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న ఎరువుల కొరతపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాజులుగా బతికిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ రోడ్డు పాలు చేసిందని ఆమె ఆరోపించారు. 'ఇది నో స్టాక్ సర్కారు' అంటూ విమర్శించారు. గతంలో పోలీస్ స్టేషన్లలో ఎరువులు, విత్తనాలు అమ్మిన చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పునరావృతం చేస్తోందని కవిత దుయ్యబట్టారు. ఇప్పుడు ఎక్కడ చూసినా యూరియా కోసం భారీ క్యూ లైన్లే కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా మాత్రమే కాకుండా, డీఏపీ, పొటాష్ కోసం కూడా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ముగ్గురు మంత్రులున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల పరిస్థితి మరీ ఘోరంగా ఉందని కవిత ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వానాకాలం సీజన్ మొదలై నెల రోజులు గడిచిన తర్వాత కూడా ఎరువుల కొరత రైతులను వేధిస్తోందని, ఇది ప్రభుత్వ ముందుచూపు లేకపోవడానికి, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడానికే నిదర్శనమని ఆమె ధ్వజమెత్తారు. సందట్లో సడేమియా అన్నట్టుగా ఉన్న ఎరువులను బ్లాక్ చేసి ఎక్కువ ధరకు అమ్మేవారిని కట్టడి చేయకపోతే రైతులు మరిన్ని సమస్యల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని కవిత హెచ్చరించారు.

ఇదే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం స్పందించారు. తెలంగాణ సర్కార్‌పై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. రైతుకి కనీసం బస్తా ఎరువు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఎందుకుందని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. 'రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదు. కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరువొచ్చింది. మీరు అడిగినట్టు ఆధార్ కార్డులు ఇచ్చినా, రైతుకి కనీసం బస్తా ఎరువు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఎందుకుంది? రాష్ట్ర వ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఎందుకుంది రైతులకు వివరించాలి.

రూ. 266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు రూ. 325 ఎలా అయ్యిందో రైతులకే కాదు రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలి. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తుంది ఎవరు? ఈ కృత్రిమ కొరత ఎవరివల్ల ఏర్పడుతుందో, ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మెతన్నలు ఎవరో వెంటనే విచారణ జరిపించాలి.' అని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు.



## ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకే చేయూత

### మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు, విశాలభారతి:**
ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి,ప్రభుత్వ బడులను బ్రతికించుకోవడానికి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న కార్యక్రమం. తెలంగాణ రాష్ట్రంలో నే ఏ ఎమ్మెల్యే చేయలేని విధంగా ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చేయూత
2024–2025 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు సన్మానం,నగదు బహుమతి,ప్రతిభ పురస్కారాల ప్రధానం మొదటి స్థానం సాధించిన వారికి 15000 రూపాయలు,ద్వితీయ స్థానం సాధించిన వారికి10000 రూపాయలు,తృతీయ స్థానం సాధించిన వారికి 7500 రూపాయలు నగదు బహుమతి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 ప్రభుత్వ పాఠశాలల కు చెందిన 189 విద్యార్థినీ విద్యార్థులను సన్మానించి, ప్రతిభ పురస్కారంతోపాటు నగదు బహుమతిని అందజేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లను ఎంకరేజ్ చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ ప్రోత్సాహం కలిగిస్తే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని రాజగోపాల్ రెడ్డి మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బహుమతులు అనుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## వక్ బోర్డు సిఈఓకి శుభాకాంక్షలు తెలిపిన జి స్వరూప్

**కూకట్ పల్లి, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర బోర్డు శాశ్వత సీఈఓ గా ఎండి అసదుల్లా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఎండి అసొదుల్లా ను కబోర్డు సీఈఓ గా నియమించడంతో న్యాయవాది డాక్టర్ మిథున్ పాలందర్ థోర్, జి. స్వరూప్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ అసదుల్లా సేవలను గుర్తుంచి ఆయనకి పదవి అప్పజెప్పినందుకు ఆనందం వ్యక్తం చేశారు. సమాజ సంక్షేమం పట్ల అంకితభావంతో వ్యవహరించి అబ్దుల్లాకు ఈ పదవి దక్కడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఆయన పదవిని సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.



## జనగామ జిల్లా మేరు కుల బాడీ సర్వసభ్య సమావేశం

**దేవరుప్పుల, విశాలభారతి:**
జిల్లా మేరు సంఘం సభ్యులు ఈరోజు పాలకుర్తి నియోజకవర్గంలోని, మేరు భవనంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి ప్రశాంత్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదట మేరు కులానికి రెడీమేడ్ దుస్తులు వచ్చి మన జీవన స్థితిని కోల్పోయామన్నారు. మేరు కులాన్ని ప్రభుత్వం గుర్తించి, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం మా యొక్క కులాన్ని గుర్తించి, ప్రభుత్వ పథకాలు ఇతర కులాల మాదిరిగా మాకు వర్తింపజేయలేదని, ఓట్ల సమయంలో మాత్రం మా ఓట్లను గుర్తిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం మాకు వడ్డీ లేని రుణాలు, పేదవారికి గృహ నిర్మాణాలు, పిల్లల చదువుకు స్కాలర్ షిప్ లు, 50 సంవత్సరాల వృద్ధులకు పెన్షన్ వసతులు, నియోజకవర్గాలలో పాలకుర్తి, స్టేషన్ ఘణ పూర్, అసంపూర్తిగా ఉన్న మేరు సంఘం కమిటీ హాల్ లు పూర్తి చేయడానికి నిధులు సమకూర్చాలని, మా మేరు కులాన్ని గుర్తించి, ప్రభుత్వం ఆదుకోలేని ఎడల ప్రతి మండల కేంద్రంలో దీక్షలు చేపడతామని, హెచ్చరించారు. తదనంతరం జనగామ జిల్లాలోని మండలాలలో పరపతి సంఘాలు నిరవధికగా నిర్వహించుకుని, మన సంఘ అభివృద్ధి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, కోశాధికారి విష్ణు, ఉపాధ్యక్షులు అశోక్, సోమసత్యం, యాదగిరి, విజయ్ కుమార్, కృష్ణమూర్తి, రవి, పాలకుర్తి అధ్యక్షులు రాజకుమార్, కార్యదర్శి శ్రీనివాసు, మరియు మేరుకుల సీనియర్ నేతలు,పాలకుర్తి మేరు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఐఐఐటికి ఎంపికైన భానుప్రసాద్

**మణుగూరు, విశాలభారతి :**
మణుగూరు గుట్ట మల్లారం ప్రాంతానికి చెందిన "శ్రీ విజ్ఞాన్" స్కూల్ విద్యార్థి మేడ భానుప్రసాద్ పదవ తరగతిలో అత్యుత్తమంగా 580 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఈ శుభ పరిణామం ఫలితంగా, అతడికి మహబూబ్‌నగర్ లోని ఐఐఐటి(ఆర్ జియుకేటి) లో సీటు లభించింది. ఇది విద్యార్థి కృషికి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి మరియు ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనం. మేడ భానుప్రసాద్ కు ఉపాధ్యాయులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయం మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఇది స్కూల్ కి గర్వకారణం అని కరస్పాండంట్ సప్పిడి సాంబశివ రెడ్డి తెలిపారు. ఐఐఐటిలో అడ్మిషన్ కి మణుగూరు శ్రీ విజ్ఞాన్ స్కూల్ నుండి ప్రతి సంవత్సరం ఒకరు అర్హత పొందటం అనందంగా ఉందని పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బిపి నిర్ధారణ శిబిరం

**మణుగూరు, విశాలభారతి:**
లయన్ క్లబ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన మణుగూరులోని పూల మార్కెట్ ఏరియాలో శ్రీదేవి మెడికల్ షాప్ వద్ద ఉచిత షుగర్ మరియు బిపి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా ఈ పరీక్షలు రోగుల సౌకర్యార్థం నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ డాక్టర్స్ షేక్ మీరా హుస్సేన్ తెలిపారు. ఈ ఉచిత రోగా నిర్ధారణ శిబిరంపట్ల రోగులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఉచిత షుగర్ మరియు బిపి రోగనిర్ధారణ శిబిరంలో 30 మంది రోగులకు రోగ నిర్ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రెసిడెంట్ షేక్ మీరా హుస్సేన్, సెక్రెటరీ ఎం శ్రీనివాస్, ట్రెజరర్ ఆడవాళ్ళ నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు మొత్తం శెట్టి నాగేశ్వరరావు, మరియుటెక్నీషియన్ శేరు రవి, క్లబ్ సభ్యులు, రోగులు పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని బీడీఎల్ కాలనీలో దాదాపు 16 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవంలో స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం కృషి చేసిన కార్పొరేటర్ ని కాలనీవాసులు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం, బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, బీడీఎల్ కాలనీ వాసులందరూ ఈ యొక్క ఓపెన్ పరికరాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని, కాలనీలో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి వరద నీటి సమస్యను దాదాపు 1కొట్టి 50 లక్షల వ్యయంతో వరద నీటి కాలువను నిర్మించి కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించడం జరిగిందని. రానున్న రోజుల్లో కూడా బీడీ ఎల్ కాలనీలో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ మరియు బీ టి రోడ్ల సమస్యలు కూడా వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో హయత్ నగర్ గ్రామ పెద్దలు కళ్లెం శంకర్ రెడ్డి , బీడీఎల్ కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వి ఏ బాబు , శ్రీనివాస్, జనార్ధన్ , రాజేశ్వరరావు, కొండల్ రెడ్డి , శేఖర్ , లింగం, శ్రీనివాస్ తో పాటు కాలనీ వాసులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.





## బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశ చరిత్రలో చిరస్మరణీయం

**బోడుప్పల్ విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 333వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది. అదేవిధంగా భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ముత్తయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తయ్య, నత్తి మైసయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సుమారు 50 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా వివిధ శాఖలలో కొనసాగి భారత దేశ అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ నేటి యువతకు రాజకీయం నాయకులకు ఆదర్శప్రాయుడని అన్నారు. అదేవిధంగా నేటి రాజకీయ పార్టీలు, నాయకులు,ప్రభుత్వాలు,బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులను విస్మరించడం కనీసం వాళ్ళ జయంతి,వర్ధంతి కార్యక్రమాలను కూడా నిర్వహించలేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, గరుగుల యాకయ్య, కామగల బాబు,చిల్ల అంజయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైసగళ్ళ శివ,జర్నర్ సెక్రెటరీ చినిమిగళ్ళ శ్రీకాంత్,దానగళ్ళ సురేష్, భవన నిర్మాణ సంఘం నాయకులు కుమార్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

